శభాష్ పోలీస్..

విద్యార్థిని సకాలంలో టెన్త్ పరీక్షా కేంద్రానికి చేర్చిన ఎస్సై

విద్యార్థికి 'ఆల్ టి బెస్ట్' చెబుతున్న ఎస్సై ప్రవీణ్‌కుమార్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 18: తన పరీక్ష కేంద్రం ఎక్కడుందో తెలియక ఆందోళన చెందుతున్న ఓ టెన్త్ విద్యార్థిని గమనించి.. సకాలంలో అతడిని తన పరీక్ష కేంద్రానికి చేర్చి శభాష్ అనిపించుకున్నారు చుంచుపల్లి ఎస్సై గడ్డం ప్రవీణ్‌కుమార్. సోమవారం నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కావడంతో చంద్రుగొండ మండలానికి చెందిన విద్యార్థి దూరపల్లి శివలింగరాజు తన పరీక్ష కేంద్రాన్ని వెతుక్కుంటూ కొత్తగూడెం బాబూక్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వచ్చాడు. తన పరీక్ష కేంద్రం ఎక్కడుందో తెలియక ఆందోళనకు గురవుతున్నాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్‌కుమార్ విద్యార్థి హాల్‌టికెట్‌ను పరిశీలించి వెంటనే అతడిని తన వాహనంలో పాత కొత్తగూడెం ఆనందఖని పాఠశాలకు తీసుకెళ్లారు. అది కూడా కాదని అక్కడి సిబ్బంది చెప్పారు. అప్పటికే ఐదు నిమిషాలు మాత్రమే సమయం ఉండడంతో వెంటనే బూడిదగడ్డలోని పాత కొత్తగూడెం హైస్కూల్‌కు తీసుకొచ్చి సరిగ్గా పరీక్ష సమయానికి చేర్చారు.

విద్యుత్ శాఖ క్రీడల్లో ఉద్యోగిని ప్రతిభ

విజేతను అభినందిస్తున్న ఎస్ఈ రమేశ్

లక్ష్మీదేవిపల్లి, మార్చి 18: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖలోని టీఎస్ ట్రాన్స్‌కో, టీఎస్ డిస్కం ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 14 వరకు యాదగిరిగుట్టలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడల్లో కొత్తగూడెం విద్యుత్ శాఖ ఉద్యోగిని ప్రతిభ కనబర్చింది. కొత్తగూడెం సబ్ ఇంజినీర్ లిఖిత వంద మీటర్ల పరుగుపందెం పోటీల్లో ప్రథమ స్థానం, లాంగ్‌జంప్‌లో ద్వితీయ స్థానం, క్యారమ్స్‌లో ద్వితీయ స్థానం సాధించారు. అలాగే, ఓవరాల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో కూడా తృతీయ స్థానంలో నిలిచారు. ఈ మేరకు ఎస్ఈ రమేశ్, ఇతర అధికారులు సోమవారం ఆమెను అభినందించారు.

స్కూల్ బస్సుకు తప్పిన ముప్పు

అన్నపురెడ్డిపల్లి, మార్చి 18: ప్రైవేట్ పాఠశాల బస్సు అదుపు తప్పి డివైడర్ గ్రిల్స్‌ను ఢీకొంది, ముప్పు తప్పింది. గ్రామస్తులు, విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్తుపల్లిలోని ఓ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులను రోజూ పాఠశాలకు తీసుకెళ్తుంది. సోమవారం విద్యార్థులను తీసుకెళ్తుండగా మండలంలోని టీడీ బంజర్ సమీపంలో ఎదురుగా అతి వేగంగా వస్తున్న కారును తప్పించబోయి అదుపు తప్పి రహదారిపై ఉన్న డివైడర్ గ్రిల్స్‌ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పిందని విద్యార్థులు తెలిపారు.

బాలికల హాస్టల్ నిర్మాణానికి రూ.10 కోట్లు

పాల్వంచ రూరల్, మార్చి 18: మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బాలికల హాస్టల్ నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.చిన్నప్పయ్య సోమవారం తెలిపారు.. ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ పథకం కింద ఈ నిధులు మంజూరైనట్లు చెప్పారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **Sri Nomula Srinivas** S/o. Rajaiah, Aged : 46Years, **Occ:** Business, **R/o.** H.No. 5-11-56,57, Cooliline Kothagudem Village and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

House site of an extent of 116.6sq. Yards relating H.No. 5-11-56,57 situated at Cooli line, Kothagudem Village and Mandal, Bhadradri Kothagudem bounded by : **EAST :** House of Gottu Naresh, **WEST:** House of Ellandura Srinivas, **NORTH :** C C Road, **SOUTH :** Municipal Bridge.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :10.02.2024

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుగులోత్ సాలి** W/o : **రాములు, వయస్సు :** 53సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం.1-7-164/1, కాకతీయనగర్, ఇల్లందు గ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు సబ్ రిజిష్టారు వారి అధికార పరిధిలోని ఇల్లందు రెవిన్యూ మండలం, కాకతీయనగర్, ఇల్లందులో గ్రామం మరియు మండలం లోని ఇ.నెం. 1-7-164/1, **డాక్యుమెంట్ నెం. 421/2021,** సర్వే నెం.609, విస్తీర్ణము : 103.9 చ||గ||లు గల స్థిరాస్తికి సరిహద్దులు :**ఉత్తరం** :జాని పాషా, **దక్షిణము:** రోడ్, **తూర్పు :** లత, **పడమర :** శ్రీనివాస్.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వాంకుడోత్ శాంతి** W/o : **వాంకుడోత్ కిషన్, వయస్సు :** 42సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం.1-1-13, 2వ No.బస్తీ, ఇల్లందు గ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు సబ్ రిజిష్టారు వారి అధికార పరిధిలోని ఇల్లందు రెవిన్యూ మండలం, 2వ No. బస్తీ, ఇల్లందులో గ్రామం మరియు మండలం లోని ఇ.నెం. 1-1-13, **డాక్యుమెంట్ నెం. 128/2023,** సర్వే నెం.609, విస్తీర్ణము : 95 చ||గ|| లు గల స్థిరాస్తికి సరిహద్దులు : **ఉత్తరం :** పి.పద్మ, **దక్షిణము:** ఎండి.రజాక్, **తూర్పు :** రోడ్డు, **పడమర :** బుగ్గవాగు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

శారీరక దారుఢ్యమే కాదు..
మానసిక బలమూ అవసరం

గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణలో ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, మార్చి 18: పోలీస్ శాఖలో పని చేసే వారికి శారీరక దారుఢ్యమే కాకుండా మానసిక బలంగా కూడా ఎంతో అవసరమని ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు పేర్కొన్నారు. జిల్లా పోలీస్ సిబ్బందికి వారం రోజుల పాటు జరుగనున్న గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన కొత్తగూడెంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది శారీరకంగా దృఢంగా ఉండడమే కాకుండా మానసికంగా బలంగా ఉండేందుకే ఈ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు, మెళకువలను మెరుగుపరుచుకోవడం ఈ శిక్షణలో భాగమని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, చెక్‌పోస్టుల వద్ద విధులు, వాహనాల ముమ్మర తనిఖీలు, ఇతర పోలీసు సంబంధిత విధుల నిర్వహణ కోసం ఈ ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ శిక్షణకు ఎంపిక చేయబడిన వారిలో ఇండోర్, అవుట్ డోర్ తరగతుల్లో ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులను అందజేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీ ఆపరేషన్స్ టీ.సాయిమనోహర్, ఏఆర్ అదనపు ఎస్పీ విజయ్‌బాబు, కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్‌రాజు

పాల్గొన్న అధికారులు, సిబ్బంది

పౌష్టికాహారంతో సంపూర్ణారోగ్యం

టేకులపల్లి: గర్భిణులకు సామూహిక సీమంతాలు

దుమ్ముగూడెం: చిన్నారులకు అక్షరాభ్యాసం

చంద్రుగొండ, మార్చి 18: గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని సీడీపీవో నిర్మలాజ్యోతి అన్నారు. సోమవారం అయ్యన్నపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్‌లో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 9 నుంచి 23 వరకు పోషణ్ పక్వాడ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఆర్లగూడెంలో పోషణ్ పక్వాడ

దుమ్ముగూడెం, మార్చి 18 : మండల పరిధిలోని ఆర్లగూడెం సెక్టార్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ్ పక్వాడ నిర్వహించారు. సీడీపీవో నవ్యశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణులు తీసుకోవాల్సిన ఆహార నియమాలు, జాగ్రత్తలు వివరించారు. ములకపాడు పీహెచ్‌సీ వైద్యుడు పుల్లారెడ్డి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ ధనలక్ష్మి, మౌనిక, లక్ష్మీదేవి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

టేకులపల్లి, మార్చి 18: గర్భిణులు పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలని టేకులపల్లి సీడీపీవో కె.ఎం తార అన్నారు. సోమవారం కుంటల్ల అంగన్‌వాడీ సెంటర్లో సెక్టార్ సూపర్‌వైజర్ అనూరాధ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. టీచర్లు శకుంతల, అనసూర్య, సుజాత, రాంబాయి, సునీత, శారద, జ్యోతి, ఆయా బాయమ్మ పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ

మణుగూరుటౌన్, మార్చి18: సింగరేణి ప్రభావిత, పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ (నైపుణ్యాభివృద్ధి) కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేశ్ సోమవారం తెలిపారు. మొత్తం 38 వృత్తి కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని, 18 నుంచి 42 ఏళ్ల మధ్య వయస్సు గల వారు దరఖాస్తులను ఎస్‌సీసీఎల్ మైన్స్/అప్రెంటీస్‌షిప్ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దీనిని వినియోగించుకోవాలని కోరారు.

అవాంఛనీయతకు తావుండొద్దు : ఎస్పీ

పరీక్ష కేంద్రం తనిఖీకి వెళ్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, మార్చి 18: పదో తరగతి పరీక్షలు ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రోహిత్‌రాజు పోలీసులు అధికారులకు సూచించారు. టెన్త్ పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా రుద్రంపూర్‌లోని సేయింట్ జోసఫ్, సింగరేణి హైస్కూళ్లలో సోమవారం బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లను తప్ప ఇతరులను ఎవరినీ పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించకూడదని ఆదేశించారు. కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం.కరుణాకర్, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ టీ.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై 20న సమావేశం

మణుగూరు టౌన్, మార్చి18: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, అనుసరించాల్సిన నియమ నిబంధనలపై నియోజకవర్గంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో ఈ నెల 20వ తేదీన సమావేశం ఏర్పాటు చేసినట్లు పినపాక సహాయ ఎన్నికల అధికారి, మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పినపాక నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ హాజరవుతారని, అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

అన్ని వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలి

పాల్వంచ రూరల్, మార్చి 18: పంచాయతీ కార్యదర్శులు తమ పంచాయతీల్లో జరిగే అన్ని విషయాలను రికార్డులో నమోదు చేయాలని అదనపు డీఆర్‌డీవో రవి సూచించారు. పాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ఉపాధి హామీ 15వ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పంచాయతీల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను తప్పకుండా రికార్డుల్లో నమోదు చేయాలని, ఏ తేదీన ఏయే కార్యక్రమాలు జరిగాయో సొంత నోట్ బుక్‌లో వివరాలు రాసుకోవాలని సూచించారు. మండలంలోని 36 పంచాయతీల్లో 2022-23 సంవత్సరాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.6,06,56,351 విలువైన పనులు జరిగాయని అన్నారు. ఈ పనులకు సంబంధించి గత పది రోజులుగా అన్ని పంచాయతిల్లో సోషల్ ఆడిట్ నిర్వహించామని అన్నారు. కాగా, వీటిని సంబంధించి సోమవారం నిర్వహించిన ప్రజావేదికలో రికార్డులను పరిశీలించారు. పనిముట్ల కొనుగోలుకు రూ.32,21,320, వేతనాలకు రూ.5,74,35,031 వెచ్చించినట్లు అధికారులు గుర్తించారు. కార్యదర్శుల నుంచి రూ.46,865ను రికవరీ చేయాల్సిందిగా ఆదేశించారు. సిబ్బందికి రూ.9 వేల జరిమానా విధించారు. పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు 144 అంశాలపై షోకాజ్ నోటీలిచ్చారు. విజిలెన్స్, అంబుడ్స్‌మన్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు రమణారావు, అనూష, నాగప్రకాశ్, అనిల్‌కుమార్, ఇతర అధజకారులు విజయభాస్కర్‌రెడ్డి, నారాయణ, రంగా, రాంబాబు, మౌనిక, పుల్లయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు డీఆర్‌డీవో రవి

యువకుడిపై పోక్సో కేసు

అశ్వారావుపేట, మార్చి 18: బాలికను ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేస్తున్న యువకుడిపై సోమవారం పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మండలానికి చెందిన 17 ఏళ్ళ బాలికను అదే గ్రామానికి చెందిన యువకుడు సంవత్సరం నుంచి ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఇదే క్రమంలో ఆదివారం రాత్రి బాలిక ఇంటికి వెళ్లి వేధింపులకు పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీరాముల శ్రీను తెలిపారు.

15నుంచి భగత్‌సింగ్ వర్ధంతి సభలు

పాల్వంచ, మార్చి 18: ఈ నెల 15 నుంచి 23 వరకు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వర్ధంతి సభలను నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ, పీవైఎల్, ఇఫ్టూ నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక నటరాజ్ సెంటర్‌లో వర్ధంతి సభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మోదీ ప్రభుత్వ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ సభలు నిర్వ హిస్తామన్నారు. గౌని నాగేశ్వరరావు, తుక్కాని లక్ష్మణ్, వీరమల్ల మల్లయ్య, ఎర్నం శ్రీనివాస్, కల్లేం కళింగరెడ్డి, రాము రాజు, రమేష్, మైసా, భాస్కర్, ప్రసాద్, పవన్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌గా విద్యాచందన

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 18 (నమస్తే తెలంగాణ): డీఆర్‌డీవోగా విధులు నిర్వహిస్తున్న విద్యాచందనకు అదనపు కలెక్టర్‌గా ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ ప్రియాంక అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా ఉత్తర్వులు అందజేశారు. గతంలో డీఆర్‌డీవోగా పనిచేసిన మధుసూధన్‌రాజు ఈ బాధ్యతలు నిర్వహించారు. ఆయన బదిలీపై వెళ్లడంతో అదే పోస్టులో ఉన్న విద్యాచందనకు ఈ బాధ్యతలు ఇచ్చారు.

బాల్య వివాహంపై కేసు

దమ్మపేట, మార్చి 18: బాల్య వివాహంపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్ఐ సాయికిశోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామానికి బాలిక(13)ను అదే గ్రామానికి చెందిన చేదూరి శ్రవంత్ ఈ నెల 15న వివాహం చేసుకున్నాడు. సీడీపీవో జ్యోతి ఫిర్యాదుతో సోమవారం శ్రవంత్ తల్లిదండ్రులు చేదూరి సత్తిబాబు, చేదూరి కృష్ణవేణి, బాలిక తల్లిదండ్రులు దూలం సత్తిబాబు, దూలం స్వప్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

'హీరో న్యూ ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్' బైక్ ప్రారంభం

లక్ష్మీదేవిపల్లి, మార్చి 18: హీరో న్యూ ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ బైక్‌ను స్థానిక రాజ్యలక్ష్మి హీరో షోరంలో ఎస్‌బీఐ అకౌంట్స్ మేనేజర్ పరమేశ్వర్, అసిస్టెంట్ మేనేజర్ అరుణ్ సోమవారం ప్రారంభించి మార్కెట్‌లోకి విడుదల చేశారు. షోరూం అధినేత మచ్చా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వాలీబాల్, లాన్ టెన్నిస్ పోటీలు

పాల్వంచ, మార్చి 18: టీఎస్‌జెన్కో రాష్ట్రస్థాయి ఇంటర్ ప్రాజెక్టు వాలీబాల్ టెన్నీస్ పోటీలను కేటీపీఎస్ ఏడో దశ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కేటీపీఎస్ ఏడో దశ సీఈ వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలకు హాజరయ్యే వారికి కేటీపీఎస్‌లో భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

బాల్య మిత్రుడిని కలిసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం

పాల్వంచ, మార్చి 18: భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సోమవారం పాల్వంచకు వచ్చి తన బాల్యమిత్రుడిని కలిశారు. పాల్వంచకు చెందిన మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బాల్య మిత్రులు. ఈ క్రమంలో ఎమ్మెల్యేగా తన స్వగృహానికి వచ్చిన తన బాల్య స్నేహితుడు వెంకట్రావును యాకూబ్‌పాషా శాలువాతో సత్కరించారు. అనంతరం వారిద్దరూ తాజా రాజకీయ పరిస్థితుల గురించి చర్చించుకున్నారు. వైద్యుడిగా ఎలాగైతే సక్సెస్ అయ్యారో ప్రజాసేవకుడిగానూ అలాగే పరిపూర్ణ విజయం సాధించాలని యాకూబ్‌పాషా ఆకాంక్షించారు.

చండ్రుగొండ: కేంద్రం వద్ద జేడీ మోహన్‌రావు

అన్నపురెడ్డిపల్లి: కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

అశ్వారావుపేట టౌన్: పరీక్ష కేంద్రం వద్ద సందడి

ఇల్లెందు రూరల్: పరీక్ష కేంద్రం వద్ద సందడి

పకడ్బందీగా 'పది' పరీక్షలు

చండ్రుగొండ, మార్చి 18: పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు విద్యాశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ మదన్‌మోహన్‌రావు అన్నారు. చండ్రుగొండలోని రెండు కేంద్రాలను తనిఖీ చేశారు.

మణుగూరు టౌన్, మార్చి 18: పదోతరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

చండ్రుగొండ: విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

స్వామీ.. దీవించు

స్వామి వారిని దర్శించుకున్న పదోతరగతి విద్యార్థులు

భద్రాచలం, మార్చి 18 : భద్రాద్రి క్షేత్రంలో కొలువై ఉన్న కల్పవృక్ష నారసింహ స్వామివారి సన్నిధి ప్రతి నిత్యం భక్తులతో కళకళలాడుతున్నది. సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభంకావడంతో ఉదయం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు స్వామివారికి ముడుపులు కట్టి మొక్కుకున్నారు. ఆశ్రమ నిర్వాహకుడు డాక్టర్ కృష్ణచైతన్య స్వామి మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ప్రతి సంవత్సరం 41 రోజులపాటు మేధాసూక్త పారాయణం, సరస్వతి హోమం, హయగ్రీవ అర్చన జరుపుతున్నట్లు తెలిపారు.

అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో విచారణ

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 18: కొత్తగూడెం అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో ఐదో తరగతి విద్యార్థి భానుప్రకాశ్‌ను ఎస్‌వో రాంబాయి చితకబాదిన ఘటనపై అధికారులు సోమవారం విచారణ నిర్వహించారు. 'విద్యార్థిని చితకబాదిన స్పెషల్ ఆఫీసర్' శీర్షికన ఆదివారం 'నమస్తే తెలంగాణ' ప్రచురించిన కథనానికి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత, డీఈవో వెంకటేశ్వరచారి స్పందించి విచారణకు ఆదేశించారు. దీంతో విద్యాశాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల అధికారులు కొత్తగూడెంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో సోమవారం విచారణ చేపట్టారు. విద్యార్థులను ప్రత్యేకంగా ఒక గదిలోకి తీసుకెళ్లి విచారించారు. అనంతరం బోధనా సిబ్బందితో మాట్లాడారు. పాఠశాలకు డే వాచ్‌మెన్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని విచారణాధికారులు తెలిపారు. విద్యాశాఖ నుంచి రాజశేఖర్, డీసీపీవో హరికుమార్, వినోద్‌కుమార్, కౌన్సిలర్ కల్యాణి, సోషల్ వర్కర్ భారతి పాల్గొన్నారు.

రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, మార్చి 18 : భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు ముత్తంగి అలంకరణ చేశారు. బెంగుళూరు భక్తులు రూ.30 కోట్లతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను స్వామివారికి ధరింపజేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి నిత్య కల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి నిత్య కల్యాణం జరిపించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

విధుల్లో చేరిన ఎంపీడీవో

దుమ్ముగూడెం, మార్చి 18 : గత నెల 13వ తేదీన కారేపల్లి నుంచి చంద్రశేఖర్ ఇక్కడకు ఎంపీడీవోగా బదిలీపై వచ్చారు. రెండ్రోజుల వ్యవధి